# ఓ శాంతి

## సుంకర శ్రీనివాసరావు



భార్గవ్

**తప్పు చేశాను భార్గవ్. నిన్ను మలిన పరిచాను.**

**నా ఆవేశానికి నిన్ను సమిధను చేశాను. నీకే తెలీనంత విషబీజాన్ని నీలో విత్తాను. నేను శిక్షార్హురాలిని.**

నాకోసం నన్నేమి మిగిల్చుకోకుండా నన్ను నేను పూర్తిగా నీకు అర్పించుకున్నాను.

ఆ వనువుతోనే నేనీ ఉత్తరం రాస్తున్నాను.

కొద్ది సంవత్సరాల క్రితం నేనూ నీలా అమాయకంగా, కదిలే సెంయేరులా ముద్దమందారంలా ఉండేదాన్ని

చదువుకునే రోజుల్లోనూ చదువు తప్ప మరో ప్రాపంచిక విషయం ఏమీ తెలిసేది కాదు. అప్పట్లో ఈ పత్రికలు కూడా సంసార పక్షంగానే ఉండేవి. పెళ్ళి అయ్యేంతవరకు తెల్లకుంచేలు పిల్లలా ఇంట్లోనే తల్లి చాటుగా పెరిగాను.

భార్యభర్తలను ఓ కప్పుకింద బంధించి ఉంచేది మాగత్యం కాదని సెక్స్ అని అప్పట్లో తెలియదు.

ఈ పై వాక్యం వాలా మెటీరియాలిస్టిక్‌గా ఎంబరాసింగ్‌గా ఉండొచ్చు. నువ్వు నన్ను తిట్టుకో వచ్చు కూడా. వివాహం అనే పవిత్ర బంధాన్ని కామం అనే తుచ్ఛమైన పదంతో పోల్చినందుకు.

కాని భార్గవ్ నా వాదన నాకుంది.

కామం అనేది తుచ్ఛమైనది కాదు. పవిత్రమైనదే. ఈ విషయం పప్పుకోవడానికి మనిషి ఇగో అడ్డొచ్చినప్పటికీ ఇది వాస్తవమని చాలామందికి తెలుసు.

అయినా సరే పెద్దవాళ్ళు ఈ విషయానికి ప్రాముఖ్యతనివ్వరు. డబ్బు, ఉద్యోగం, మేడలు, మిద్దెలు ఇలాంటి ప్రాతిపదికల మీద వివాహం నిశ్చయించేస్తారు. పురుషుడికి స్త్రీకి మధ్య వయసులో ఎంత అంతర్యం ఉన్నప్పటికీ ఆ పెళ్ళి అట్టహాసంగా జరిపిస్తారు. అదిగో అలాంటి బలి పశువుని నేను కూడా నాకు అర్థం కాని విషయం ఇదే.

ఈ డబ్బు ఐశ్వర్యం ఏం చేసుకోవడానికి, కరెన్సీ రోట్లు అంటే అజీర్తి చేస్తుందేమో గాని ప్రశాంతత రాదుగా? అందుకని మనిషి ప్రేమనో, లేక శరీరాన్నో కొరుక్కుతినమని చెప్పడం నా ఉద్దేశం కాదు. ఆర్థిక స్వాతంత్ర్యం ఉండాల్సిందే కాని దాని కన్నా ముఖ్యంగా తృప్తి ఉండాలి. కేవలం డబ్బు అరిస్టోక్రసీ మనిషికి ప్రశాంతమైన నిద్ర ప్రసాదించలేవు. దేర్ ఈజ్ సమ్‌థింగ్ బియాండ్ ఆల్ దీస్ థింగ్స్. దట్ ఈజ్ వాట్ ఐ సెడ్

నా భర్త గవర్నమెంట్ సంస్థలో అసిస్టెంట్ ఇంజనీర్. రెండు చేతులా సంపాదించడం అలవాటయిన వ్యక్తి. అందరు నన్ను అదృష్టవంతురాలివి అని అభినందించారు. నేను కూడా వెర్రి ముఖం వేసుకుని సంబరపడ్డాను. అతన్ని నేను మొదటిసారిగా పెళ్ళి పీటల మీదుగా చూశాను. బొద్దుగా( ఎంతైనా భర్తకదా 'లావు' అనలేను) ఉన్నాడు. అయితే ఆ ఒళ్ళు సుదీర్ఘమైన త్రాగుడు మూలంగా వచ్చినదని అప్పటికి తెలీదు. అక్కడక్కడా వెంట్రుకలు తెల్లగా ఉన్నాయి. బూతద్దం లాంటి కళ్ళజోడు ముక్కుమీదుగా ఉంది అద్దాలలోంచి కనుగుడ్లు పెద్దవిగా కనబడుతూ కూసింత అసహజంగా ఉన్నాయి. ఇవేవీ నన్ను కలవరపెట్టలేదు.

అతనికి నాకు పదిహేనేళ్ళ వరకు తేడా ఉండొచ్చు. నాకు హఠాత్తుగా అప్పట్లో చూసిన సినిమాలు గుర్తొచ్చాయి. పొగమంచు మధ్యగా, సముద్రం ఒడ్డుగా, స్వెటర్ వేసుకుని జేబుల్లో చేతులుంచుకుని ఠీవిగా నడుస్తున్న అబ్బాయిని, బాబ్డ్ హైరు ఎడం చేత్తో సవరించుకుంటూ కుడిచేతిని అతని ఎడమ చేతికి చుట్టి అతని కళ్ళలోకి చూస్తూ నడవటం. కొండరాయిమీదుగా అతను కూర్చుని గాలి విడుస్తుంటే నోట్లోంచి వచ్చే పొగతో అమ్మాయి ఆడుకోవడం. పట్టాలమీదుగా ఒకరిచేయి మరొకరు పట్టుకు [illegible] లా వరుసగా. నా ఉద్దేశం సినిమా లాంటి [illegible] సం ఎదురు చూశానని కాదు. దాదాపుగా [illegible] వయసే ఉన్న కుర్రాడు భర్తగా వచ్చి స్నేహితుడిగా చుట్టుకోవాలని ఉక్కిరి బిక్కిరి చేయాలని. అతడే స్నేహితుడూ భర్తా, పురుషుడు (?) సర్వం కావాలని ఆశించాను.

నవు చెప్పు భార్గవ్?

నా కోరిక తప్పా?

అతనికి పొడవాటి పడవ కారుండాలని, స్టైల్‌గా సిగరెట్టు కాల్చాలని, మౌత్‌పీస్ పెట్టుకుని 'స్వింగ్ మై డ్రీమ్స్' అంటూ పాడాలని, అంగుళంన్నర పై బ్బుండాలని, విశాలమైన దురుండాలని ఉహూ... అలాంటి ఆలోచనే లేదు.

ఓ స్నేహితుడు ఎవరి వద్దయితే ఓ స్త్రీ నటనలేకుండా, తనను పూర్తిగా ఉహూ అక్షరాలు ప్రోగవడం లేదు. ఇన్ ప్రెసెన్స్ షి కాన్ లెట్ హర్ సో, త్రో హర్ సెల్ఫ్ ఆన్, ఫీల్ ఎ మాన్, లవర్ బాయ్ క్రై, లాఫ్, సింగ్, ఫైట్ అండ్ డూ ఆలాట్ మోర్ థింగ్స్. అలాంటి వాడు అతడు అందగాడు కాక పోవచ్చు. స్త్రీకి మనసు, శరీరం రెండూ ఉంటాయని నమ్మినవాడు. అలాంటి వాడిని నేకోరుకున్నాను. ఇదేమీ అసాధ్యమైన కోరికని అనుకోను. సరిగ్గా ఈ ఆలోచనా భారంతోనే తమ మంగళ సూత్రం కట్టేటప్పుడు తలవంచాను.

ఈ సంవత్సరాల తరబడి పేరుకుపోయిన మౌనాన్ని చేధించుకుని ఇదంతా ఎందుకు రాస్తున్నానో తెలుసా భార్గవ్?

గత రాత్రి నిన్ను రెచ్చగొట్టి, నీ ఆవేశంతో కరిగి ముద్దయ్యానే. ఆ శారీరక దగ్గరితనంతోనే నీకు స్నేహితురాలినయి నీకో విన్నపం చేద్దామని. ఏమిటీ నాన్‌సెన్స్ అంటూ కొట్టేయకుండా పూర్తిగా చదువు భార్గవ్

నా భర్త మొదటిసారిగా శోభనం రాత్రి అన్నమాట నా కింకా గుర్తే దాదాపు అయిదు సంవత్సరాలు దాటినప్పటికీ, నేనే కాదు ఏ ఆడపిల్లా మర్చిపోలేని వాక్యం. అతను దగ్గరగా వస్తుంటే గుప్పున వాసన. కళ్ళు ఎర్రగా ఉన్నాయి. ఇట్ వాస్ స్టింకింగ్.

నేను ఆశ్చర్యపోయాను.

అతనికి ఆ అలవాటు ఉన్నందుకు కాదు. తొలి రాత్రి కూడా ఆ వ్యసనానికి దూరం కానంతగా ఆడిక్ట అయినందుకు నా ఉద్దేశం గమనించినట్లు అన్నాడు.

"శాంతీ... సారీ.... ఐ కాంట్ పెస్ ఎ విథౌట్ బూసింగ్"

---

### వెళ్ళారు

"మా ఇంట్లో దొంగలు పడ్డారు ఇన్‌స్పెక్టర్‌కి రిపోర్టివ్వాలి ఆయన ఎక్కడున్నారు"? అడిగాడు సుందరం కానిస్టేబుల్‌ని.

"ఇన్‌స్పెక్టర్ గారింట్లో దొంగలు పడ్డారు. వాళ్ళను పట్టుకునేందుకు వెళ్ళారు" చెప్పాడు కానిస్టేబుల్.

పల్నాటి నిర్మల వరంగల్

**ఉడతా భక్తి**

"సెక్రటరీ అర్జంటుగా ఓ ఉడుత కావాలి"
"ఎందుకు సార్"
"ముఖ్యమంత్రి సహాయనిధికి ఉడతా భక్తిగా ఓ రెండురూపాయలు పంపాలనుకుంటున్నాను" విన్నగా చెప్పాడు బిజినెస్ మాగ్నెట్ నారయ్య.

ఎస్.నాగప్రసాద్, పొన్నూరు

వాలు ఇంకా ఎక్కువ అతడి గురించి అతడి బంహీనతలూ, ఆరోగ్యం గురించి అర్థం చేసుకోవడానికి ఆ ఒక్క వాక్యం ఎక్కువ. నేను ఏడవలేదు. బాధపడనూ లేదూ ముఖ్యంగా మాట్లాడలేదు.

అప్పుడే కాదు మరెప్పుడూ కూడా రాత్రిళ్ళు అతనితో మాట్లాడలేదు. అతనూ మాట్లాడించనూ లేదు.

తిండి, బట్టలు, షికార్లు అన్నీ ఉండేవి.

ఐ హోప్ ఓన్ ఆ స్లీపింగ్ పెల్ యు హెవ్.

నాలోని హిమవన్నగంని బద్దలు చేసి లావాలా కోర్కె పొంగుతుండగా ముడుచుకుపోయి నిద్రపోయేవాడు.

ఎంతగా నన్ను నిగ్రహించుకున్నప్పటికీ, మామూలు విషయంలో జీర్ణించుకోవడానికి ప్రయత్నించినప్పటికీ స్టిల్ ఐ కాంట్ స్టాప్ మై టియర్స్.

సరిగ్గా తొలిరాత్రి నుండే నాలోకి నేను ముడుచుకుపోయి ఒంటరి తనపు కోటని నిర్మించుకున్నాను.

ఆ కోటని బద్దలు కొట్టుకుని ఊహించని రీతిలో దూసుకువచ్చిన వాడివి నీవే భార్గవ్!

'స్పందన' అనేది ఎప్పుడూ ఎలా జన్మిస్తుందో ఎవరూ చెప్పలేరనుకుంటా.

మొదటి సారిగా నిన్ను చూసి స్పందించాను. మా అప్‌స్టైర్‌లో నీ సామానుతో దిగిన రోజు.

గొంగళిపురుగులాంటి మీసాల్తో ఆరోగ్యంగా ముఖ్యంగా మాస్లీగా ఉన్న నిన్ను చూసి కంపరపడ్డాను. నిశ్చలంగా ఉన్న నీటిలో రాయివేసినట్టుగా నీ మన్ను లినటికి నేను కంపించిపోయాను. నాలోని హిమన్నగం మౌనంగా బద్దలయింది.

నీవు నాకంటే చిన్న వాడివని కూడా ఆలోచించలేదు. నీతో కార్డ్స్ ఆడాను. నీకోసం టీ కలిపాను. నీ మాట కోసం పరితపించాను. నీ స్పర్శ కోసం వెంపర్లాడాను. నిను టీజ్ చేశాను.

అమాయకంగా నీ బ్యాంక్, ఇంగ్లీషు సినిమాలు, పుస్తకాలు లాంటి నీ ప్రపంచం నుండి నావైపుగా ఆకర్షించాను.

ఓ జాలీ సింగ్ అండ్ డాన్స్
కమాండ్ మీ బోత్ ఎ లుక్
నన్ థింగ్ ఐ డూ ఫర్ బిడ్
యూ మస్ట్ నోట్ ఓవ్ ఎ బుక్ అంటూనిన్ను డైవర్ట్ చేశాను.

ఇర్‌టిక్‌గా నవ్వాను. శరీరాన్ని ఎగ్జిబిట్ చేశాను. గతరాత్రి పూర్తిగా జయించాను.

ఉవ్వెత్తుగా ఎగిసిన కడలి కెరటంలా నిన్ను ముంచెత్తాను. నువ్వు నమ్మినా నమ్మకపోయినా నిన్న నీకే కాదు నాకు కూడా తొలి అనుభవమే. వివాహం అయిన అయిదు సంవత్సరాలకి భర్తతో కాకుండా నాకన్నా చిన్నవాడు నాకు ప్రసాదించిన అనుభూతి. ఇంతకు మించి నా పరిపూర్ణతని, తృప్తిని చెప్పకోవడం నా చాత



కాదు.

అప్రస్తుతమయినప్పటికీ ఓ మాట.

యూ డిసర్వ్ ఎ థౌసండ్ ఎవార్డ్స్

కాని ఆ సంఘటనే నిన్ను పతనం చేయగలశక్తివంత మైనదన్న ఆవేదన నాకు రాలేదు. నీ దగ్గరతనం నన్ను సుఖపెడుతుంది అనుకున్నాను. కానీ ఇంత మానసికంగా టార్చర్ చేస్తుందని అనుకోలేదు. అసలు అంతటి శక్తి మనసనే దానికి ఉంటుందని కూడా నాకు తెలీదు.

నేను తప్పు చేశాను భార్గవ్. నిను మలిన పరిచాను.

ఓ మంచి అలవాటు నేర్పలేకపోయినా పరవాలేదు. ఓ చెడు మాత్రం అలవాటు చేయకూడదు. దీనికి భిన్నంగా నేను ప్రవర్తించాను.

ఆడపిల్ల ముద్దు పెట్టుకునేటప్పుడు కళ్ళు మూసుకుంటుంది. ఎందుకు అని అడిగితే నే చెప్పిన మాట గుర్తుందా? (తప్పనిసరిగా గుర్తుంటుంది. చెడుకున్న ప్రభావం అలాంటిది)

గర్ల్స్ క్లోజ్ దైర్ ఐస్ వైల్ కిస్సింగ్స్ సబ్‌స్టిట్యూట్ ద బాయ్ కిస్సింగ్స్ కాని తప్పు భార్గవ్. నాలా సాహిత్యం ఉన్న స్త్రీయ శరీరపు బరువు దించుకోవడానికి మగాడిని పంచలోకి లాక్కునే స్త్రీయ చెప్పే వాక్యం అది. నా బాధంతా నాగురించి కాదు మిత్రమా. నిను మలిన పరిచానని

మలినం అంటే నా దృష్టిలో శారీరకమైనది కాదు. కందరాం మధ్య సందరాం రాసేడికి నేను ఇంపార్టెన్స్ ఇవ్వను (యండమూరిగారి భావన ఇంటే దశం) నేను మాట్లాడేది మానసికమైన పొల్యూషన్ గురించి. స్త్రీకి ఉన్న పవిత్రతమీద నా కారణంగా నీకు తేలికైన, హీనమైన అభిప్రాయం ఏర్పడిపోవడం

గురించి...

నే చేసింది తప్పు అని నేను అనుకోవడం లేదు. కారణాలు నాకున్నాయి. నే చేసిన పొరపాటల్లా ఆరోగ్యంగా పెరుగుతున్న నిన్ను ఎన్నుకోవడమే.

గార్టెన్ వీరం మాయిగా శరీరం అందంగా, పసుపు గులాబీ మిశ్రమంతో పోత పోసినట్లుగా కన్పించినప్పటికి నేనొక సెక్స్‌మెండెడ్ ఉమెన్‌ని నా దగ్గర ఏమైనా వ్యక్తిత్వం ఉంటె ఇదే. తప్పు ఒప్పుకోవడం, తప్పనేది నా స్వంతం అయినప్పుడు నేనెందుకు ఒప్పుకోకూడదు.

నాలాంటి స్త్రీలు చాలామంది మన మధ్యగా అందంగా సీతాకోక చిలుకల్లా తిరుగుతూ ఎలాంటి పురుషుడిని ఋరవలాంటి అనుభవంలోకి లాగుతారు. తర్వాత ఏ తెల్లవారుజామునో మేల్కొన్న కోరికకి ఆ పురుషుడికి గతం మూసిన కనురెప్పల క్రిందుగా నాట్యం చేస్తుంది. నగ్నంగా మెరిసిపోయే స్త్రీ తాలూకు శరీరం అతడిని ఉన్మాదుడిని చేస్తుంది.

అలాంటి పరిస్థితిలో ఆలోచనా రాహిత్యంతో మరో ప్రయత్నం చేసి చిక్కుకుపోతారు. హఠాత్తుగా మెదడు శూన్యమవుతుంది. అందరూ అతడి వైపు వేలెత్తి చూపుతారు. అందులో నేను కూడా ఉంటాను. చాలా సహజంగా అతడి పిచ్చి దిగుతుంది. అప్పటికే జరగాల్సిందంతా జరుగుతుంది.

'మదపిచ్చి'గాడు అంటారు. అతగాడు నడుస్తూ ఉంటే ఆడాళ్ళు తలుపుచాటుకు పతివ్రతా శిరోమణుల్లా తప్పుకుంటారు (అతడు గమనించేలా)

అదంతా ఓ చాప్టర్. దానికన్నా స్లోపాయిజన్ బెటర్ పొటాషియం సైనేడు మరీను.



నిజానికి మగపిల్లవాడు తానో పురుషుడినని హఠాత్తుగా రిజైన్ అవుతాడు. అనుభవం కోసం ఆహా అహా లాడుతాడు. కాని అతగాడికి తెలీని విషయం ఒకటుంది. ఏమి తెలియకపోవడంలో చాలా గొప్పతనముని—

నాలాంటి స్త్రీల గురించి ఎవరూ రాయరు. రాసినా ప్రచురింపబడవు. ఎందుకో తెలుసా యాంటీ సెంటిమెంట్.

ఎనభై శాతం పత్రికల్ని పోషించేది స్త్రీలు. అలాంటి స్త్రీల గురివింద నలుపు గురించి రాస్తే సర్క్యులేషన్ పడిపోద్ది. వచ్చేవాడి పత్రి మాదిరిగా నే తప్పు చేసింది ఇక్కడే.

నీలోకి అలాంటి పొల్యూషన్ ఇంజక్ట్ చేశాను.

నేను పేరు భార్గవ్ నేనేం చేసినా సంఘంలో గౌరవప్రదమైన కుటుంబ స్త్రీని. ముందు ముందు ఎన్నిసార్లు నీ వేగం అట్టుకుని పరవశంపొందినప్పటికీనూ.

వివరంగా—

గతరాత్రి నేనందించిన ఈ అనుభవంతో మరో ప్రయోగం చేయకు. సున్నితమైన వాడివి పరిస్థితి విషమిస్తే తట్టుకోలేవు. జరిగినదేదో జరిగిపోయింది.

నిజానికి నా తప్పుకు కారణం ఇదే అంటూ ప్రజలందరి సానుభూతి పొందేలా చెప్పగలను. నేను స్త్రీని. పుట్టాక మొదటగా అబ్బే విద్య అదే కనుక.

కాని నా తప్పుకు మరొకరు కారణం అని సమర్థించుకోవడం మూర్ఖత్వం, అజ్ఞానం. మరో తప్పు నువ్వు కూడా చేసి దానికి కారణం నామీద రుద్ది (నిజమవచ్చుగాక) నా తప్పేం లేదు అనుకుని అనాగరికమైన అజ్ఞానపు తెలివితేటలు ప్రకటించుకోవద్దు. ఆత్మ విశ్వాసం నిగ్రహం ముందు ఏ ప్రభావమైనా తాటాకు చప్పుడే.

ఏది ఏమైనా వెంటనే వివాహం చేసుకో. ప్రమోషను, గాడిదగుడ్డు అంటూ ఆలస్యం చేయకు. మగాడి గురించి నాకు తెలుసు. కుక్కతోకలాంటి బుద్ధి.

ఉన్నకొద్ది సంపాదనతో ఒకపూట తిండి పెట్టినా పర్లేదు భార్యని స్నేహితురాలిగా చూసుకో. ముఖ్యంగా నీ వయసున్న పిల్లనే చేసుకో.

ఆస్తి పరులచేతుల్లోకి పోతుందని మీ అత్తయ్య పెద్దమనిషి కాని ఏకైక కూతుర్ని నీకిచ్చి చేయడానికి సిద్ధపడొచ్చు. నాదో ప్రార్థన.

నాలాంటి మరో సెక్ ఉమెన్‌నితయారుచేయొద్దు.

ఉంటాను.

శ్రీమతి శాంతి

పి.ఎస్: నేను మా బంధువుల దగ్గర నుండి నాలుగు రోజుల్లో తిరిగి వస్తాను. ఆలోగా రూం ఖాళీ చెయ్యి. దూరంగా వెళ్ళిపో ఈ ఆలోచనా రాహిత్యానికి, దొంగపాటుకి దూరంగా పారిపో మంచి మనుష్యుల మధ్యగా జీవితాన్ని ఆరంభించు. గతరాత్రిని నీలోనే చంపుకో.

ష్....

భార్య భర్తతో మన పక్కింటి టైలర్ భలే వాడండీ! టేపు మరచి పోయానని చెప్పి జాకెట్ కొలతలు చేతులతో తీసుకున్నాడు.

ష్......

ఆర్.శుభ, మేడపల్లి